# బీఆర్ఎస్‌లో చేరిన గోసంగి కులస్తులు



బీఆర్ఎస్‌లో చేరిన రాకాసిపేట్ గోసంగి కులస్తులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

- **గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే షకీల్**

బోధన్, నవంబర్ 24: పట్టణంలోని రాకాసిపేట్‌కు చెందిన గోసంగి సంఘం నాయకులు, గోసంగి కులస్తులు బోధన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరంతా 10వ వార్డు కౌన్సిలర్ పి.గంగాధర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు కోదండం సాయిలు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే షకీల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో కోదండం వెంకటేశ్, కల్లెం చిన్న, పత్రి వెంకటేశం, పత్రి లింగం, గంధం లింగం, సంకు మహేశ్, కల్లెం శంకర్, కేఎస్ గంగాధర్, కల్లెం ఎల్లప్ప, గంధం సాయిలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ తోకల గంగారెడ్డి , గోసంగి సంఘం ప్రతినిధి ఈర్నల లింగం ఉన్నారు.

**బీఆర్ఎస్‌లోకి పెగడపల్లి యువకులు**

బోధన్ మండలం పెగడపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల యువకులు బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సోదరుడు, బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ సోయెల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బోధన్‌లోని ఎమ్మెల్యే షకీల్ నివాసంలో వీరికి సోయెల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ గుండారం శంకర్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు మేడి రవి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శక్కర్‌నగర్‌కు పూర్వవైభవం

- **బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్, నవంబర్ 24: శక్కర్‌నగర్‌కు పూర్వవైభవం తీసుకువస్తున్నామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. శక్కర్‌నగర్‌లోని 23వ వార్డులో బీఆర్ఎస్‌కు మద్దతుగా శుక్రవారం స్థానికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శక్కర్‌నగర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాళ్లను నిర్మించామని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని అన్నారు. శక్కర్‌నగర్‌కు మాతాశిశు సంరక్షణ దవాఖాన మంజూరైందని, ఈ దవాఖాన భవన నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరుచేశారని, టెండర్ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. శక్కర్‌నగర్ కాలనీలో ఎన్ని పాత ఇండ్లు ఉన్నాయో.. వాటిస్థానంలో కొత్తగా ఇండ్లు కట్టుకునేవారికి రూ.3 లక్షలు గృహలక్ష్మి పథకం కింద ఇస్తామని చెప్పారు. తాను అన్ని మతాలను సమానంగా చూశామనిఅన్నారు. ఇంతటి మంచి వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అహంకారంతో వ్యవహరించే కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి ఈఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మహ్మద్ షకీల్ అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్, కౌన్సిలర్ ఇంతియాజ్, మాజీ కౌన్సిలర్ ప్రభావతి, చర్చి పాస్టర్ ప్రసాద్, హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ డి.జ్యోతిరాజ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఈసా ఖాన్, అనిల్‌కుమార్, నందకుమార్, ఎల్లం, విక్కీ, ఖలీల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోకి ప్రవేశించిన రాముని పాదుకల యాత్ర

రెంజల్, నవంబర్ 24: మండలంలోని కందకుర్తికి గురువారం చేరుకున్న రాముని పాదుకల సంకల్ప కాలినడక యాత్ర శుక్రవారం సాయంత్రం మహారాష్ట్రలోకి ప్రవేశించిందని అయోధ్య భాగ్య నగర సీతారామ సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు తెల్ల శ్రీనివాస్ తెలిపారు. మహారాష్ట్రలో రాముడు నడయాడిన గోదావరినది పరీవాహక ప్రాంతాలను సందర్శించుకొని 2024 జనవరి 15నాటికి అయోధ్యలో నిర్మించిన రామాలయానికి పాదుకలు చేరుతాయని తెలిపారు.

## త్రివేణి సంగమం వద్ద పూజలు

రెంజల్, నవంబర్ 24: కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రంలో కార్తిక మాసం శుక్రవారం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. పుణ్యస్నానాలు చేసి పిండితో తయారు చేసిన దీపాలను వెలిగించి నదిలో వదిలారు. పురాతన ఆలయం నీటిలో మునిగి ఉండడంతో నది ఒడ్డున ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు.

## విఠలేశ్వర్ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు

నవీపేట, నవంబర్ 24: యంచ గుట్టపై పురాతన విఠలేశ్వర్ ఆలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బీడీ దాస్, సర్పంచ్ కే.లహరీ ప్రవీణ్, ఆలయ కమిటీ చైర్మన్ వంజరి రాజేశ్వర్, పోతంగల్ సర్పంచ్ తుంగినీ రవీందర్‌రావు, నాయకులు లాలు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన వృద్ధులు, దివ్యాంగులు

ఎడపల్లి, నవంబర్ 24: ఓటింగ్ ఫ్రం హోమ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో 9 మంది వృద్ధులు, దివ్యాంగులు వారి ఓటుహక్కును శుక్రవారం వినియోగించుకున్నారు. 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఇటీవల దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. దీంతో వారి ఇండ్లకు వెళ్లి పోలింగ్ నిర్వహించామని తెలిపారు.

# కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మొద్దు

- **సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి**
- **బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

శక్కర్‌నగర్, నవంబర్ 24: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బోధన్ పట్టణంలోని వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని 4వ వార్డు శక్కర్‌నగర్, నర్సాపూర్ ప్రాంతాల్లో కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమానికి చర్యలు చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇప్పటి వరకు అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ వార్డులోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బోధన్ 4వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు

**బోధన్ మండలంలో..**

బోధన్ రూరల్, నవంబర్ 24: బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి, అమ్దాపూర్, బెల్లాల్, సంగం, ఊట్‌పల్లి, భవానీపేట్ తదితర గ్రామాల్లో బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోసారి షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, దాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సాలూర మండలంలోని జాడి జమాల్‌పూర్‌లో షకీల్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మజార్ తదితరులు పాల్గొన్నారు

**షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

రెంజల్, నవంబర్ 24: మండలంలోని కూనేపల్లి గ్రామంలో సర్పంచ్ రొడ్డ విజయాలింగం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి తరపున నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. నవీపేట మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన గౌడ కులస్తులు ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ప్రచారంలో సందీప్‌గౌడ్, నరేశ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నవీపేట మండలంలో..**

నవీపేట, నవంబర్ 24: బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. తుంగినిలో సర్పంచ్ బీరెల్లి విజయా రవీందర్‌రావు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. నవీపేట, ఫత్తేనగర్, కోస్లీ, యంచ, నారాయణపూర్, పోతంగల్, నందిగామ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు ప్రదీప్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**ఎడపల్లి మండలంలో..**

ఎడపల్లి, నవంబర్ 24: షకీల్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీలు స్రవంతి పోతన్న, బాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య యాదవ్, న్యావనంది సుభాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎడపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోధన్ మండలం ఎరాజ్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



రెంజల్ మండలంలోని కూనేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు